డ్డి సమ్మతిన కరణం రఘునాయ
కులు సంఖ్య సుబ్బయ వారలు
ముసలయ గురవప్ప వారలు.
కరణం ఆదెన్న వారలు
కురుగుంటపల్లె రెడ్లు - కర
ణం వల్లూరి తిమ్మరాజు వారలు
పొన్నాపల్లె యరరెడ్డి సమ్మ
తిన కరణం రాఘవయ వారలు
10 కొండమర్రి పల్లె కరణం

వల్లూరి తిమ్మ . . . వారలు
ముద్దు గడ్డ - వారలు
బూగోపయ సమ్మతిన కరణం
వల్లూరి తిమ్మరాజు వారలు.
పుట్లు . . పల్లె రెడ్డి కరణాలవార
లు
బుచ్చిరెడ్డి సంఖ్య చింతలయ
వారలు.
సుబ్బయ కొండయ వారలు
. . - రెడ్డి
కరణాల వారలు
తూడూరు శింగన చన్నారెడ్డి
వోబిరెడ్డి సమ్మతిన కరణాల
సమ్మతిన కరణం వెంకటరామ
య వారలు.
పెన్నపేరూరు యరరెడ్డి గంగి
రెడ్డి ఒబుళరెడ్డి వారలు.
గంగపేరూరు రెడ్లు కొండారెడ్డి
సిద్దారెడ్డి కొండారెడ్డి సంఖ్య కరణం
వీరప్ప సుబ్బయ వారలు.

^ కైఫియ్యతు మవుజే బాలహ్రబొలపల్లె పాయకట్టు వోబళం తాలూకె సిధవటము

^ కైఫియ్యతు మవుజే రామాపురం పాయకట్టు వోబళం తాలూకె సిధవటము.

బాలహ్రబొలపల్లె

కైఫియ్యతు మౌజె బాలహ్రబొలపల్లె పాయకట్టు వోబళం తాలూకా సిధవటం సదరహు మౌజె మజకూరు కరణం నందవైదీకుడు సుబ్బన్న ము ౬౫ సంవత్సరాలవాడు వ్రాయించినది

కసుబా ఒబళానకు వుత్తరభాగమందు న రెండు పరువుల దూరము మల్లెంకొండ పశ్చిమభాగమందు యిప్పకోనలో నీరు పారే కొండవంకలో మునికన్యకలు అయినవారు కొందరు వచ్చి ప్రతిదినం స్నానం చేసిపోతూవుండిరి ఒకనాటి కాలమందున ఆ కన్యకలు ఆ కొండవంకను వచ్చి స్నానం చేస్తూవుండగా కరికాల చోళమహారాజులవారు వేటమార్గంగా మల్లెంకొండ పర్వతానకు వచ్చి యిప్పకోన ఆ ప్రాంతములు మృగయా వినోదార్థం సంచారం చేస్తూవుండ

గా ఆకొండను ఒక గుండు విస్తారమైనది వుండగా దానికింద ఒక
వుడుము బొరకలో బొరబడినందున కామాటం వాండ్లు ఆగుండు
ను సన్నలు వేసి కోనలో పడదొర్లించినారు. అంతటు గుండు స్నా
నం చేస్తూవున్న ముని కన్నెకల మీదికి వచ్చెను గనుక వారు తెచని
ల్పబడి తమ వాస్తులలో గుండుపైకి రాకుండా నిల్పి చెట్టివుండగా
రాజు వచ్చి ఆ కన్నెకల జూచెను అప్పుడు ఆ కన్నెకలు రాజును (ను)
శపించను దుస్సస్త్రైని హాటరణం మాకు యీ అపకారం నీవు తలిస్తివిగ
నుక స్త్రీహత్య దోషం నిన్ను పొందగలదని చెప్పగా ఆరాజు శాపభయం
చాతను కరుణించమని బహువిధముల ప్రార్థించగా ముప్పైరెండు
వృత్త్యాంతాల బ్రాహ్మణ అగ్రహారం చేసి మాకు ప్రీతిగా దారబోసియి
చ్చినట్లయితే యీ దోషం నీకు తప్పునని చెప్పివారు నిజేచ్ఛను పోయిరి.
అంతటు ఆరాజు కొండదిగివచ్చి ఆ కొండకు పశ్చిమభాగమందు
న సామీప్యములో అరణ్యం నరికించి బ్రాహ్మల పిలిపించి
అగ్రహారం ముప్పైరెండు వృత్తులు యేర్పరించి వారికి ధారబో
సియిచ్చిరి ఆయగ్రహారానకు కన్నెకాపురం అగ్రహారం అనే నా
మధేయం బెట్టి ధారాగ్రహీతం చేసి నిజరాజధానికి సాగిపోయి
రి అటుమీదట ప్రతాపరుద్రదేవ మహారాజులుగారి ప్రభుత్వం
లోనున్ను ఒకటే ప్రకారంగా నడుస్తూవచ్చినది తరువాత విద్యానగరం
వీరశ్రీ బుక్కరాయలవారు రాజ్యం చేసేటప్పుడు అగ్రహారం జరిగి
గినది తర్వాత వారి హరదేవ మహారాయలవారి యేలుబడి లోను

న్న అగ్రహారం జరిగినది. అంతట కనాటి కాపులు బిడారులో కూం
డా గట్టువు సీమ నుంచి మామూలు వర్తకుడు బోడి యెద్దులతో బ
రెడ్డి అనేవాడు వచ్చి యీ అగ్రహారానకు పశ్చిమభాగమందున బిడా
రులో దిగివుండగా బిడారు యెద్దులు నిరసబడి గనుక ముందుకు సా
గి పోక అక్కడ నివిచివుండెను. అంతట అగ్రహారీకులు ఆ రెడ్డి వద్ద
కు వచ్చి పరిచయం చేసుకొని మా అగ్రహారానుకు గొప్ప చెరువ్వు గన
కకట్టిస్తే నీకు తరి అయిన భూమికి చతుర్భాగం దేశమందు యిస్తా
నన్నిమని చెప్పినందున అతడు సమ్మతించి గ్రామానికి వుత్తరభాగ
3 మందున విస్తారం చేసి ద్రవ్యం ఖర్చుచేసి గొప్ప చెరువ్వుకట్టించినాడు.
గనుక ఆ చెరువ్వుకింద తావివ్వన తరి భూమికి చాతుర్భాగ దశబంధం
వ్రాసి యిచ్చినారు. తరువాత తంబిరెడ్డి కొన్ని దినములు యీ గ్రా
మంలోనే వుండి తరువాత ఒబళం గ్రామం పొలంలో గట్టువక్క అనే
పల్లెగట్టుకొని అక్కడ చేరెను తరువాత తిరుమలలో శ్రీ
స్వామివారికి అతిరసాన్న పన్నెండు వినియోగం చేసి శ్రీవైష్ణవుల
కు అధీనముగా శ్రీస్వామివారికి నిత్యమున్ను పన్నెండు వినియో
గార్థముగా అగ్రహారానకు పశ్చిమభాగమందున యేటికి పరమ
టు కొంత భూమి సర్వమాన్యంగా నిర్ణయించి యిచ్చిరి ఆ శ్రీవైష్ణ
వులు అక్కడ తమ పేర ఆ శ్రీవైష్ణవులు పల్లె గట్టుకున్నారు. అది అరి
శైవివారి పల్లె అని ప్రజలు వాడుకుంటూ వున్నారు తరువాత ఆ శ్రీవై
ష్ణవులు వుత్తర దక్షిణం రోడ్డు కుంటలు గట్టించి విస్తారం భూమి

షేం వృరచుకొని అనుభవిస్తూ వుండిరి అంతలుయీదేశమందు
క్షామము వచ్చియీ స్థళాలయందు కిరాతకులు ప్రబలమైనారు
మార్గాలు దోచుతూ ప్రజలను వుపద్రవం చేసినందున సంసార్లు
నిబాపు చేయలేక అగ్రహారం అరిసెలవారిపల్లె యీరెండు ప
ల్లెలలో సంసార్లు స్థళం విడిచి చలచెదరై పోయినందున రెండు
పల్లెలు పాడు అయి పోయినది యీ ప్రకారం పదిపదిహేను సంవ
త్సరాలు ఖాలుపడివున్న తరువాత నువిద్యానగర సింహాసనాధిప
తులైన రాజ కృష్ణరాయలు యేలుబడిలో అగ్రహారం స్థల
మందున కొందరు కాపులు చేరి పల్లె కట్టుకొనిరి. తత్పూర్వమందు
4 ఆస్థళమున బ్రాహ్మల అగ్రహారం వుండెగనుక బ్రాహ్మణపల్లె
అని ప్రజలు వాడుచుంటూ వచ్చిరి. అరిసెలవారిపల్లె స్థళమందు
న్ను కొందరు కాపులుచేరి పల్లెగట్టుకొనిరి గనుక అదియధాప్ర
కారము అరిసెలవారిపల్లె అనివాడుచుంటూవచ్చిరి. అదియిటు తరు
వాత సామాన్యజనుల అపరిజ్ఞాతత్వంవల్ల ఆసువారిపల్లె అనివాడు
చుంటూవున్నారు. పూర్వం అగ్రహారం వున్నప్పుడు విస్తారం చెరువు
కట్టించిన తంబిరెడ్డికి యిచ్చిన చాతుర్భాగ దశబంధం అగ్ర
హారం చెదిరిపోను అయినతరువాత తిరుగా ఆస్థళమందు కట్టిన బ్రా
హ్మణపల్లె సరకారు దాఖలు అయి జరుగుతూవున్నప్పుడు నున్న
చెరువు కింద దశబంధం తిమ్మారెడ్డి వంశస్థులను మయానా కడప
నవాబు అబ్దుల్ నబీఖాను ప్రభుత్వంలో పామ్మిమియ్యానా యేలు

బడిపరియంతం నల సంవత్సరం వరకు నడిచెను. తరువాత బాతు ర్బాగంద శబంధం అనేరడ తేసుండా చేసి ఖండ దశబంధంగా అయి దువంటులు భూమి నిర్ణయం చేసియిచ్చినారు. ఆప్రకారం సుల్తా నుప్రభుత్వంలో కీలక సంవత్సరం పరియంతరం జరిగెను. సౌమ్య సంవత్సరం ఆప్రకారం నడిచెను. సాధారణ సంవత్సరం మొగలాయి ప్రభుత్వం ఆయెగనుక విరోధికృతు సం।। అసదల్లీఖాముని దొలతు లోరా జా భంగం రెడ్డివన్నె వహారం చేస్తూవుండి దశబంధం పర్వమా న్యంగాన ఉవతేదు. నేరదు అని మిట్టులు నాలుగు వరహాలు వేడి గె. నిర్ణయం చేసి తీసుకుంటూ వచ్చెను తదారభ్యం ఆప్రకారం యిస్తూ వచ్చిరి. అమలుదార అమలు కుంపిణీ యింగిలీజు బహాదూ
5 రివారి ప్రభుత్వంలో క్రోధన సంవత్సరం పరియంతరం జరిగెను క్షే య సంవత్సరంలో తారువారి జమాబంది అయ్యేటప్పుడు సరకారు జప్తి ~~అయ్యేటప్పుడు~~ అయి పోయెను మయూణా వారి దొరతనా నికి ముసు ఫై నవాబు సాదుల్లా ఖాను ప్రభుత్వంలో సయిదు ము ల్లా సాయబుల వారి వన్యవహారంలో కలువాయి గంగిరెడ్డి అనే చంద్ర మకాపురస్తుడు జాతిలో పాకనాటి కాపు యీ బళం పాయక ట్టిన పారుపత్యం చేస్తూ వుండి మవుజే బత్తవ్వా ణా పల్లె రెడ్డి కరణాలు పల్లెల చ . . . . . ఆప్పరాజు గార్కి అడిగి గామాసు ఉత్త రభాగమందు నమవుజే రామాపురం పొలిమేరకు దక్షిణం కాడా రంభం భూమి కొంత స్వహస్తనిర్దేశం చేసి తీసుకొని యివి గాక బాలవ్వా

దాపత్లెకింద చెరువుకింద తులసిగడ్డ మడి అనేది నాల్గుకుంటల
మడితో ఆ భూమి కలిపి సదరహు రామాపురం పొలిమేరను దక్షిణం
కాదారంభం భూమిలోగా అగ్రహారమున్న తమ తండ్రి పేరట పో
లిరెడ్డిపేట అనే పేట కట్టించి శాలివాహన శక వరుషంబులు
౧౬౨౬ అగునేటి తారణ సంవత్సర కార్తీక శు ౧౨ గురువారం తాలో
ఖున నాల్గు వృత్తులు చేసి బ్రాహ్మణులకు సర్వమాన్యంగా సహి
రణ్యోదక దాన ధారా పూర్వకంగాయిచ్చి శిలాశాసనం వేయించినా
డు తదారభ్యం మయూజా బహాదరు సులతాను దపులతులో
నువయేకసాంజారీగా నడుస్తూ వచ్చినది. మొగలాయి దారతనంలో
రాజాజం గంరెడ్డి అనేవాడు వ్నవ వర్హానుల వచ్చి ఆ బ్రాహ్మణ వృత్తు
లను వెడిగె మిట్టు నాల్గు వరహాలు కరారు చేసి తీసుకుంటూ వ
చ్చెను తదారభ్యం కుంపిణీ యిలాఖా గిరిజు బహాదరు యేలుబడిలో
క్రోధన సంవత్సర పర్యంతరం ఆ ప్రకారం నడిచెను క్షయ సంవత్స
రంలో చరం . . . మాయింది అయ్యేనిటుప్పుడు చర . కిందవుండే
తరిజమి . . . . కాదారంభం భూమి మాత్రం తరం అ
6 యున మేరకు నిల్వ అయి వేజు కంరెరాయి అరు చక్రాలు మొకరరు చేసి
యిచ్చిరి గనుక ఆ సంవత్సరమే వరుషము లేని కాలమైనందున పైర్లు అంతా
యెండిపోయెను. గనుక దాంగల బాధ చేత అతేట దవ్వుంద గూ . . .
పూరుపాడు పెట్టి మతృజే బ్రాహ్మణపల్లెపయికి మజరా అడుపు
వారి పల్లెలో యుండ్లు కట్టుకొని కాపు దనంవుండే అగ్రహారవృత్తులు

అనుభవిస్తూవున్నారు. ఆయగ్రహారక్షేత్రమందునబకభావివొద్ద నసదరహా శిలాశాసనం హాజరువున్నది మవుజె మజకూరు బాలివ్వ ణాపల్లెమంయాజాదవ్వులకు వికారిసంవత్సరంపర్యంతోరూ. మునుపటి అగ్రహారపు గ్రామక్షేత్రమందే వున్నది అటుతరువాత బహాదరు శుభకృతుసంవత్సరంవరకుయధాస్థానం యందే వుండెను. సులతానుకమాలీసున ప్లవంగసంవత్సరం పల్లెయాపత్తు కావి పోయెనుగనుక సంసార్లు ఆస్త్రళంవిడిచి అకడికి దక్షిణా కరణీక మాన్యంయత్ర చేలాయిందల్ల కట్టుకొని తదారభ్యం సర్వజిత్సంవత్సరంవరకు టిప్పుసుల్తాను దారతనంలాగునున్న తరువాత ప్రమాదిచసంవత్సరంవరకు మొగలాయి ప్రభుత్వంలాగునున్న అకడనే వుండిరి ప్రమాదిచసంవత్సరమందు బనగానపల్లె ఆసదల్లిఖాన్ సిధవటం సుబేదారికి చేసే టుప్పుడు చంగంరెడ్డి అనేవాడు వచ్చివహరాంనుకువచ్చి బాలివ్వణాపల్లెసంసార్లను . యం చేసిదోచుకున్నందున రయితులు చలబి చలిఅయి గ్రామంవిడిచి పరారిఅయి పోయిరిగనుక గ్రామం . లుకులు పాడు అయిపోయెను.తదారభ్య సిద్ధార్థిసంవత్సరం మొగలాయిదొలతు ఆఖరు . . . వుండెను.

7 యీవలకుంపిణీప్రభుత్వం దుర్మతిసంవత్సరంవరకు న్నూరైఆపల్లెపాడు అయివుండెను దుందుభిసంవత్సరం లో మజకూరుకు . . . . వున్నపేట . . బలిరెడ్డి వుభయులు ఖసుబాలి జాగాపాడుగావుండే బాగుచేదని పూర్వం ఆ గ్రామానుకురెడ్డితనానకు

బాంధవస్తుడు అయినపల్లెలవారి వంశస్తుడు కొండారెడ్డి అనేడు
వుండగా వాణ్ణి పిలుచుకవచ్చి వానికి యీ కాపతోయంగా మరియు
ద్దరు ముగ్గురు రయితులు తోడుకవచ్చి ముసుపుపాడు అయిన గాల
మనేత్రస్థలాలు విడిచి నూతనముగ పూర్వపు గాల మనేత్రాలు-
పశ్చిమంగా జెత్రిపోతువంకవద్దన యిండ్లు కట్టించి అకటడ సంస్థా
ళ్లను నిలిపి ఆ సాహిత్యన్న ఇలాగ నీళ్లవసతి లేదుగనుక కరణం సుబ్బి
న్న ఆ పల్లె వద్ద మంచినీళ్ల భావి త్రవ్వించినాడు ఆ పల్లె పేరు యి
ప్పుడు మన్నా బాల వ్యాకరణపల్లె అని వాడుకుంటారు మరియు శకాబ్దాల్
నచి భాను నామ దొలంతులలో అప్పుల గోపయ అనే గొల్లవాడు మప్పు
జే బాల వ్యాకరణ పల్లె రెడ్డి కరణాల దగ్గరకు వచ్చి కసుబా కున్నైరుతి
భాగమందున కొంత కాడారంభం భూమి కప్పులుకు తీసుకుని
అకటడ పల్లె కట్టుకొని కప్పులు ప్రకారం సరకారుకు రూకలు యి
చ్చి ఫలం చేసుకొని అనుభవిస్తూ వుండెను ఆ ప్రకారం అమలు దర
అమలు మొగలాయి ప్రభుత్వం అసదల్లీ ఖాను చేదాశిలాగి (ప్ర)మా
దీచ సంవత్సరం వరకు మప్పుజే మజుమూరులోకి మజరాగా చెల్లు
తూవుండెను అంతలు మప్పుజే మజుమూరులోని శాంతిపాడు అయి
తిర్గి యూపు కాలేదు ఆ మజరాకింది పొలం వోలిమ వుండే
మజుమూరు. దాఖలయివున్నది మయూరా దప్పులతులాగి
8 మొ॥ బా మియ్యాఖాన్ వశవరం మప్పుజే . . . . .
కుంటుపల్లెపయికి మజరాయెల్లంపేట కొప్పురసులయిన

కమ్మవారు నాల్గుయిండ్లవారు మవుజే బాలవళ్ళకొ పల్లెను వచ్చిక
రణాం కోదండ   రామన్న మూరంరెడ్డి అప్పలరెడ్డి గార్ని అడిగి కస
బా బాలవళ్ళకొ పల్లెకు పశ్చిమంగా ఒక నీళ్ళకుంట దాని కింద
కొంత పొలం వుండగా ఆ పొలం కవులుకు తీసుకుని ఆ కుంటకు
పశ్చిమం   యిండ్లు కట్టుకొని ఆ కవులు ప్రకారం సరకారుకున్నూ
కలియిచ్చి ఆ పొలం ఫలపర్చుక అనుభవిస్తూ తదారభ్యం అమ
లుదర అమలు మొగలాయి యేలుబడిలో ప్రమాదీచ సంవ
త్సరం వరకు వుండిరి ఆ పల్లె కొండవారి పల్లె అని వాడుకుంటూ
వచ్చిరి అంతలు జంగంరెడ్డి వుపద్రవం చేత మవుజే మజనూరు
లో పాటు పాడు అయిపోయినది మొగలాయి యేలుబడి ఆఖరు
శిద్ధార్థి సంవత్సరం వరకున్ను అరూపకం అయి వున్నది దర అ
ములు కుంపిణీ బహాదూరు వారి యేలుబడిలో దుందుభి సంవ
త్సరంలో ముందు మవుజే మజనూరు కులకర్ని నుంచిన్ని వాడు

ఒబిరెడ్డి ప్రభృతులు పూర్వమున ఆ కొండవారి పల్లె
లో వుండేరయితులలో కొందర్ని తిరుగా వెంబడి పెట్టుకొని వచ్చి
మునుపటి పల్లెనె స్థానుకు ఆగ్నేయభాగమందు నసీతాపతి
లో పృథు దక్షిణం వూడుగ మానిచేను   యిండ్లు కట్టించి నివ
సినాడు అది కొండవారి పల్లె అని చెప్పుకుంటూ వున్నారు పోవిమ
వుజే మజనూరు లోకి మజరాంగా చెల్లుతూ వున్నది మయూరాం
దౌలతు పేచాం మియ్యాన్ సాహెబు వారి ప్రభుత్వంలో రాయి

పెద్దిచలమన్న అనే బత్తెవాడు పశ్చిమరాజ్యాన్నుంచివచ్చి మ
7 పుజేబత్తెవాళ్లజా పల్లెనువచ్చి కరణం కోదండరామన్నను పాలులు
అప్పలరెడ్డిని అడిగి మపుజే మజకూరుకు పైకి మజరా అద్దువారి
పల్లెకుదక్షిణం కాదారంబం భూమి కొంతకల్లు గుత్తకుతీసుక అ
కడచిన్నకుంటలుకట్టించి ఒకభావి తవ్వించి అక్కడయిల్లు కట్టు
కొని కాపురంవుండి మిల్లులు రెండువరవోలు కపులు కట్టి గుత్తగా
వాటయుంచుకొని అమీలు సాగుబడిచేస్తూ సుఖనివాలం అనుభ
విస్తూవుండెను తదారభ్యం అమలుదరఅమలు మొగలాయిల అ
సదల్లిఖాసు చేదారిలో విరోధికృత సంవత్సరపర్యంతరం నడి
చెను అంతట ఆ బత్తెవాళ్లబసుడు కాలంచేసెను అటుతరవాత
దొంగల వుపద్రవం చేత ఆయన తమ్ముడు కామాక్షిభట్లు అనే
ఆయన అక్కడవుండవెరచి స్థలంవిడిచి పెద్దపాయకల్లు మజు
కూరుపైకి మపుజే రామాపురంలోకి చెల్లె మజరా మీరబ్బుత్
పల్లెలో కాపుదనంవుండి యీసావస్త్రం అనుభవించుచుంటూ
వుండెను దరఅమలు కుంపిణీవారికి యేలుబడిలో క్రోధన
సంవత్సరంవరకు మామూలు బమోజబు నడచెను. అక్షయ
సంవత్సరములో తారావారి మొకరరు చేసినప్పుడు తరంమెర
ని అయివేజు కు ఆ బత్తెవాళ్ల దాఖలు తట్టుచేసి వుంచిరి శుక్లసంవత్స
రములో ఆ బత్తెవాడు కాశీయాత్ర పోయినందున ఆ పాలంబడి
రులో దాఖలు అయినది పూర్వము ఆ బత్తెవాళ్లు కట్టించు

కున్నపల్లె పూర్వమందు రాయపెద్దిచలమన్న పల్లె అనిపించుకొని వుండెను యిప్పుడు ఆ స్థలం రాయిపెద్దివారిపల్లె పాడు అని అను

10 కుంటూ వున్నారు మవుజే మజకూరు పయికి మజరా అడుసువారి పల్లె మయొక్క గ్రామదపులతులోను వాంఖి మశీదు మియ్యాన్ను మహారాజోలవారి లాంటూ కు బలవంతరావు వాచ్చి బండికనమ వద్ద గర్వచేసిన తర్వాత తిరుగా షా మేస్లుప్పుడు యీ పల్లె దోచుకుని తగలబెట్టి పోయినారు

తర్వాత మోచామియ్యాన్నయేలుబడిన బహదూర్షాన్ సంవత్సరములో తిరుగా సంసార్లు పల్లెగట్టుకొని వుండగా వారింఖాను రొాలతులో మన్మధ సంవత్సరములో పట్మారు షాషే గాండ్లు వచ్చి దోచుకపోయిరి. తర్వాత సుల్తాను యేలుబడిలో ప్లవంగ సంవత్సరమున వేములరామప్పనాయని తట్టు నుంచి మారుజోళ్లుపాపన్న వచ్చి యీ పల్లె ~~తగల~~ దోచుకొని తగలబెట్టి పోయినాడు కీలక సంవత్సరములో సంసార్లు తిరుగా పల్లెగట్టుకున్నారు మొగలాయి అసదల్లీఖాను చేదాటిలో జంగము రెడ్డి వ్యవహారమున చంద్రపల్లెపో విరెడ్డి వ్యవహారం చేస్తూ వుండగా కాళయుక్తి సంవత్సరమందు పల్లె మీదికి సరాటరు తట్టునుంచి తనఖాలు అధికం అయినందున వర్షం వేక పయిరు యెండిపోయి

11 నందున వున్నమట్టును సంసార్లు దండుగలు యిచ్చి అంతటునా నిబ్బాంయించవేక పల్లెపాడు చేసి తేచిపోయినారు. తర్వాత ఆరు

నెలలు పాడు అయి వుండెను యీ వల చందూలాలా సుబేదారి
లో షహా మ్మతు లాల వర్నవహారం చేస్తూ వుండగా శిద్ధార్థి సంవ
త్సర కార్తీక శు ౧౦ నాడు కరణం సుబ్బన్న రైతులను తీసుకవచ్చి
సరాటరు కరుజు వ్రుచేసి కవ్వులు తీసుకొని గ్రామమంవురు
చూసి తిరుగా బస్తీ చేసినాడు రవుద్రి సంవత్సరం లాగాయతీ ద
ర అమలు కుంపిణీ యింగిరీజు బహాదరు వారి ఖామే లుబడిలో
శాలివాహన శకం ౧౭౩౨ ప్రమోదూత సంవత్సర కార్తీక బ ౯ లు
వరకు ముఫ్జె మజకూరు బాలవ్వాణం పల్లెలో కిమజరా అయి
చెల్లుతూవున్నది

తెప్పసుల తాను ఖామే లుబడిలో ప్లవంగ సంవత్సర
ముందు వేముల రామప్పనాయుడు అనే వేముల సంస్థానికుడి తల
ల్లు నుంచి మా ఠజ్జేశ్వపా పన్ని మందిలో వచ్చియీ అడుసువా
రి పల్లె అనే పల్లె దోచుకుంటూ వుండగా శివటుం సుబేదారీ చే
స్తూవున్నయి మారం బేగ అనే తురక వాని తల్లు నుంచి దవ్వుడువ
చ్చి మందితో రశించి పదితు పాకులు అగాదు చెయ్యగా
2 మా ఠజ్జేశ్వపా పన్నలో వచ్చిన మంది కొల్లు కొల్లు అంతా ప
రారి అయిపోయినారు అంతలు యి మారం బేగ తాలూకు పోజుప
ల్లె చుట్టుకొని వుండగా మా ఠజ్జేశ్వపా పన్న తనకు పోవడానకు వల్లె
తే కయీ పల్లెలోని శూద్రమనిషి గోప్రు అనే ఆడ మనిషి యింట్లో కి
పోయి నన్ను రక్షించమని వేడుకోగా ఆయాడ మనిషి పాపన్న

నుఒకగోచియిచ్చి పైనవేసుకోవడానను ఒకపాతకంబడియిచ్చి
చేతికి ఒకసంకలిదుత్తయిచ్చి తనకొమారుణ్ని తనగొఱ్ఱెల
మందవద్దరకు అంపించినట్టుగాను యీబాలుడికి తీసుకవచ్చి
గొఱ్ఱెలుపోయెను గొఱ్ఱెలవద్దికిపోరా నీయమ్మ మొగడా అని
అంటాం వినేటట్టుగా తిట్టి అంపించినది పైన చూంచినవాండ్లు
వాడుయిది దార్యముగా ఆయూరు మనిషికొమారుడు అనుకుని
రాత్రి, గనుకపాపన్నను గుర్తుపట్టలేక పైప్రజవూరికివుండెని
అంతటువమా ర్జ్నిపాపన్న అనేవాడుయీవూరివెలపటికిపో
యి అనేటడనుంచి పరమట్టుపైపునవున్న కొండతూ యెకటి అడివి
మార్గాన పరారిఅయి తప్పించుకపోయినాడు

మౌజే బాలన్నగారి పల్లె

గ్రామానకుయుండు అష్టదిక్కుల వివరం

పూర్వభాగమున రెండుపరుగులవిూదమల్లెం
కొండబాట్లవెంట్రు కొండనుయిప్పకనమలరాయినపలకోన
రాళ్లవాద్దుయిప్పకనమమార్గానను ఆవల వుదయగిరివాం
లూకుమంట్ర నాయునిపల్లెను పోయేమార్గం
ఆగ్నేయంపరుగదూరమునమల్లెంకొండనుకి
విసినకోలతులకొండుశల బాడు ఆవలనెల్లూరి తాలూబాడ
రాళ్లపల్లె గ్రామం

౧ పైరుఅని సరవిగ వున్నభూములో నెరకొండ అనేకొండపై
చూలటి మీంద చిన్నిగాని శలవాద్దు ఆవల స. కి పోయుకట
ట్టుపైకి ము౦౻ ముత్యగూరుపరుగున్నరదూరం

౧ పశ్చిమంసామీప్యంలో కొండఅంచు మీంద
పాలకాయకనమనుయీండులకొప్పు శలవాద్దయిదేకన
14 మను ఆవల [illegible]కి వి పోయుకట్టు ఆ యూరున్న కామసము
దానను పోయేన మార్గం

౧ వాయువ్యమందు సామీప్యం కొండ అందు మీంద చెరకన
మవాద్దయిదేకనమను కొండ ఆవల బద్దెవో విలాలూరు ము౦౻
కమలకూరు గ్రామం - - నడుమార్గం

౧ వుత్తరం సామీప్యంలో కొండవంకపోవిమేరవాద్ద ఆ
వలపోయుకట్టు మజుకూరుపైకి ము౦౻ రామాపురం పావుక్రోసు
దూరమువున్నది

౧ యీశాన్యంము శ్లిం కొండ బాల్బుబినయర్రయూకొండ
నుపరుగు మీందపోద్దపోడుపురు రవ అనే నదె . వాద్ద ఆవ
ల వుదయగిరి తాలూకు ము౦౻ గుంట నెల్లిపాడు

యీగ్రామానను పైరులు అయేన ధాన్యాదులు

ఖరీఫు	బాగాయతి	తరి
౧ రాగులు	౧ రాగులు	౧ కొర్రలు
౧ వులవలు	౧ సజ్జలు	౧ సజ్జలు

౧ ఆరంతలు	౧ నేవి	౧ వడ్లు
4	౧ మువ్వలు	౧ పెసలు
	౧ పెసలు	౧ రాసలు
		౧ మువ్వలు
		౧ నేవి
		౧ అలబందలు

5 కైఫియ్యతు మౌజే రామాపురం పొంయు కట్టు ఒబళం తాలూకే సిధవటం సరకారూ గండికోట కరణాలు నందవైదీకులు సంబటూరి చిన్నయయాభై సంవత్సరముల వాడు సూరప్ప ముప్పై సంవత్సరముల వాడు వ్రాయించినది.

మౌజే బాలపల్లె ఆపల్లెకు ఉత్తరభాగమందు అరపరుగు దూరమున నమల్లెమకొండ చాలువ ఉత్తరదక్షిణము గా వుండే పర్వతమునకు పశ్చిమ భాగమందు సామీప్యమున పూర్వ మందు జాతిలో బాలబ్రహ్మడు కైలాసబ్రహ్మచారి అనే ఆయన అరణ్యం నరికించి అగ్రహారం చేసుకొని అక్కడ శ్రీరామ విగ్రహము సీతాలక్ష్మణసంయుక్తముగా దేవాలయము కట్టించి ప్రతిష్ఠ చేయించి ఆయగ్రహారమునకు రామాపురం అని పేరు నిర్ణయము చేసి అనేక దినములు సర్వాగ్రహారముగా అనుభవించుతూ

ఆయన మహాయోగి అయి వుండెను కొన్ని దినములు యీప్రకారం
ఆయన అనుభవించి కైలాసవాసి అయిన తరువాత ప్రౌఢదేవరా
యలు రాజ్యం పరిపాలన చేసేటప్పుడు గోనకాటారెడ్డి యీగ్రా
మంలో కోటు శివాలయం కట్టించి కొన్నాళ్లు ప్రభుత్వం చేసినాడని
ప్రజ జన్నులు చెప్పుతూవుండిరి. కాటారెడ్డి ప్రభుత్వం చేసేటప్పు
డు. అతగాడు వుంచుకున్న లంజలు యిద్దరు గ్రామానుకు వాయు
వ్య భాగమందున పెద్ద చెరువు 1 వుత్తర భాగమందున చిన్న చెరు
వు 1 యీప్రకారం యిద్దరు చెరి ఒక చెరువున్ను కట్టించినారు. వాయు
వ్య భాగమందు వున్నది పెద్ద చెరువు అనిన్ని వుత్తర భాగమందు
16 చిన్న చెరువు అనిన్ని జనులు వాడుకుంటూవున్నారు. యిదిగాక చిన్న
చెరువుకు పశ్చిమం పెద్దనూతి అనే బావి 1 దక్షిణం చిన్ననూతి
అనే బావి 1 రెండు బావులు తవ్వించినారు. అవిన్ని పెద్దనూతి
చిన్ననూతి అనే పేరు జనులు జనులు వాడుకుంటూవున్నారు. యీగ్రా
మానకు వుత్తర భాగమందు అరపరుగు దూరమున అరణ్యంలో
ఒక నేల్ల - వుండి అతడు విస్తారం చంద్ర చెట్లు వుండంగా నె
ల్లూరి సీమలోకి చేరె కలువాయి తల్లు నుంచి జాతిలో పాకనాటి
కాపులు కలువాయ పోలిరెడ్డి అనేవాడు చెట్లు నరికించి పల్లె కట్టుకొ
ని ఆ పల్లెకిందకొం తపాలం యేర్పరచుకున్నారు. గనుక అది చంద్రప ×
డియ అని జనులు వాడుకుంటూవున్నారు. దీనికి పూర్వము నవుండేవుండు
పడెయి టు తరువాత వరిమడిలో కలిసిపోయినది దీనికి పూర్వం

అడివిగా వున్నందున కేవు బోయి ఇచ్చిన భూమ్లు అనే బలివాండ్లు
రామాపురం గాం మానను వచ్చి రెడ్డి కరణాలకనిపించుకొని చంద్రు
పడియను తూర్పున మళ్ళెం కొండ దగ్గర అరణ్యస్థలంబా
గా వున్నది వేము ఆ జాగాన వూరు కట్టుతున్నాము అని అడిగిరి
గనుక అదే ప్రకారం రెడ్డి కరణాలు సమ్మతించి వూరు కట్టుకొమ్మ
ని చెప్పిరి గనుక అప్పుడు అడివి నరికించి వూరు కట్టించి శోత్రి
యం నిర్ణయం అపరంజి గ ౧౭౬౦ పదమూరు చక్రాలను ఖరారు చేసి
యిచ్చిరి గనుక వారి సంబంధీకుల అందులో మూడు యిండ్లవారిని
వెంట పెట్టుకవచ్చి యీ ప్రకారం అనుభవిస్తూ వుండిరి. యీ బలివాండ్ల
లు మాకు నీళ్ల ఆసరా లేదు అని ఒక దినము ముందు పోయి రెడ్డి గారి సంబం-
సంబంధీకుడు కలువాయ అకిరెడ్డి తో వున పోయి మన వాండ్లు
17 శోత్రియం యిచ్చినారు మాకు నీళ్ల ఆధారం లేదు. యికట చెరు
వు కట్టించమని చెప్పుతుండిరి గనుక అదే ప్రకారం అకిరెడ్డి సమ్మ
తించి యీ గాం మానను వుత్తరం సామి పొన్న కొండకు పశ్చిమం
గా వుత్తర దక్షిణంగా తుంట గట్టించి కుంటకు దక్షిణం పల్లె కు
18A వుత్తరం నడుంగా తన కాలమ్మ దేవళం కట్టించినారు ఆ చెరువు
బలివాండ్లకు ధర్మానకు కట్టించి యిచ్చినారు. ఆ ప్రకారం అనుభ
వించుకుంటూ వుండిరి మరి కొన్ని దినములకు వారి సంబంధీకుడు
అయినవాడు ఒకడు వుండిరా జత దైవీకముల చేత గాం మంతో
నిభాయించలేక విదేశగతులై పోయినారు గనుక ఆపల్లె రెడ్డిక

రణాలు ఖసుబాలోకి సరకారు దాఖలా చేసుకున్నారు ఆపల్లెబు
ట్చన పల్లె అని జనులు వాడుకుంటూ వున్నారు యిందుకు వుత్తరం
కాలు పరుగు దూరమున గుర్రంకొండ పేష్కు నుంచి కులం పాక
నాటి కాపు ఆదూరి వీరభద్రారెడ్డి అనేవాడు వచ్చి అరణ్యం నరికి
5** తన తండ్రి పేరిట రాచయపేట అనే పల్లె గట్టి ఆస్థలంలోని
1/ కాలు యింగట్టించి పల్లెకు తూర్పుగా చెరువు గట్టించి దానికింద
కొంత వారి పొలం యేర్పరచినాడు. అది రాచయపేట అని చెప్పు
కుంటూ వున్నారు. మవుజే మజకూరులోకి మజరాగా వున్నది.
4* వీడి సంబంధీకుడు వెంగన్న అనే వాడు వెంగనపల్లె అని వూరు
గట్టించి కుంట గట్టించినాడు. అది వెంగనపల్లె అని చెప్పుకునే
వారు ఆపల్లెకు మరి కొంచం దినములకే దొంగల వుపద్రవం చేత
ప్రజలు స్థలం విడిచి పోయినందున పల్లె పాడు అయిపోయినది.
కుంట మాత్రం యిప్పటికిన్ని దురస్తు వున్నది దానికిం దవరి పండుతూ
18 వున్నది. ఆపల్లె పొలం రాచయపేటలోకి దాఖలా అయివున్నది.
యీ వీరభద్రారెడ్డి రాచయపేటకు వుత్తరం కాలు పరుగు దూరము
5* న తమ తల్లి పేరిట చన్నవరం అనే పల్లె గట్టించి అక్కడ ఆపల్లెకు
తూర్పుతట్టు కుంట గట్టించి ఆకుంటకింద వరి మడి పొలం యేర్ప
రచినాడు. ఆపల్లెకింద యేర్పరచిన పొలంలో కొంత భూమి ఆ
రు వృత్తులు చేసి బాలివాళ్లకు సర్వమాన్యం యిచ్చినాడు యిస్తక
విలాగాయితి యీ సరిక్రి (వెంకటా) జారీగా నడుస్తూ వున్నది. ఆవృత్తులవా

రుయీూ చన్నవరంపల్లెనుతూర్పున తంగవారిపల్లెనుసామీప్యమందు
వయిుండ్లున్నట్లు కానివుండిరి గనుక అది తంగవారిపల్లె అగ్రహారం అ
నివాడుకుంటూ వుండిరి యిటుతరువాత సుల్తాని యేలుబడిలో
సవుమన్న సంవత్సరములలో మల్లవెంకటరామరాజుగారి తల్లి సుబ్బి
సూరెగంగులు సుసర్ల సుబ్బరాయడు అనేవాండ్లు మందిలోటి యీ
శీమయావత్తు కొట్టుకుంచేసి దోచుకొని నేలుప్పుడు యీయగ్రహా
రంతవవాయము దోచుకొని తగలబెట్టినారు గనుక ఆ బాలవర్లి
లు అగ్రహారంస్థలం విడిచి చన్నవరంలో కాపురం వున్నారు రాచ
యపేటనుయీ శానాఘ్నాన సామీప్యమందు నేతంగా తిమ్మయ అ
నే గొల్లవాడు అడవినరికి పల్లెగట్టి చెరుకట్టించినాడు ఆ చెరు
వుకింద వరిమరి యేమేర్పరచినాడు వాడుపల్లెలో వుండి యిటుత
రువాతవాడి సంబంధీకులు కొందరు చేరులకుంటు జంగంరాజుపల్లె
పాళెగాండ్లు అయిన బల్జివారియిలాకాలో చేరి వూరుపల్లెదోచుకు
కుంటూ వుండేవారు యీపల్లె తంగవారిపల్లె అని జనులువాడు
కుంటూ వున్నారు. యీగోలమాన్యవాయువు ఘణాంగమందు దండు
19 సర్వయ అనేవాడు కులం పాకనాటి కాపు అతడు అరణ్యం నరి
కి వూరు గట్టించి చెరువు కట్టించి దానికింద కొంతవరిమడి యేర్ప
రిచినాడు. ఆ పల్లె సర్వయపల్లె అని జనులువాడుకుంటూ వుండి
రి యిటు తరువాత ఆ పల్లెకాపులు పెడసరంగా వుండిరి గనుక ఆ ప
ల్లె బెడుసుపల్లె అని వాడుకుంటూ వున్నారు యిటుతరువాత

నవాబుసాదుల్లా ఖాను శిదవటుంయేలేటప్పుడు సైదుముస్త్రాశిధ
వటుంలాలూకా ప్రభుత్వం చేసేటప్పుడు మీరబ్బులు అనేవాడు
బద్వేలు తాలూకావ్యవహారం చేస్తూవుండి వాడి సంసారం వుండేకొ
రకు బసుబారామాపురానకు నైరుతి భాగమందు సామీప్యమందు
యిండ్లుకట్టుకున్నాడు అతడు ఉపదిమందిసంసార్లు చేరి వుండిరి
గనుక అది మీరబ్బుపల్లె అని చెప్పుచుంటూవున్నారు పోలిమ
వుజేమజమూరులో కివాజరుగా వున్నది ఆపల్లెకు పశ్చిమాన
కొమ్మినేని రాముడు అనే బలిజవాడు పాపుది ప్పు యల్లారె
డ్డి కలువాయిచిన గంగిరెడ్డియీమూ స్గరుచెరువుకట్టించివరి
మడియేర్పరచినారు బసుబాపు జమూరుకు వుత్తరభాగమందు
కాలువరుగు దూరాన భాగవతుల అగ్రహారం మయూ ఇనాంల
తెం ఖాను నిప్రభుత్వంలో మజమూరు రెడ్డి కరణాలు అప్పరెడ్డి
కరణం శేషయ్యగారు నాలుగు వృత్తులు నిశ్చయంచేసి యిచ్చినారు సర్వా
గ్రహారంగా యిచ్చినారు ఆ బాలివాళ్లలు అతడు యిడ్లు కట్టుకొని వుండ
రి ఆ బాలివాళ్లలు భాగవతులు గనుక భాగవతుల అగ్రహారం అని
చెప్పుచుంటూవున్నారు చెప్పుసుల్తాన్ యేలుబడిలో చంద్ర
పడియ అప్పరెడ్డి గంగిరెడ్డి పెదపోలిరెడ్డి వెంగరెడ్డి చినపోలిరె
డ్డి వీరు సర్వజిత్ సంవత్సరమందు చంద్రపడియకు వుత్తరభాగాన
రోప చెరువుకట్టించి ఆ చెరువు కింద దశబంధం పుట్టించుకు
౬౦ న్నారు ఆ చెరువు నీళ్లు బసుబారామాపురం మీరబ్బులపల్లె చంద్రప

డియు రాయపేటయూపల్లెలపాలాను-పారుతూవున్నవిగనుకపాత
భూమికి దాల్ దశభాగమున్న కొత్తగాంతరి అయిన భూమికి చ
తుర్భాగమున్న దశబంధం నిర్ణయించియిచ్చినారు మొగలాయి
యేలుబడిన బనగానిపల్లె అసదల్లీఖానుని ప్రభుత్వంలో శిదవటం
శీమ సుబేదారి గిరి చేసేటప్పుడు కోవిలకుంట్ల జంగంరెడ్డి దివానగి
రిలో బబ్బశంపాయకెల్లు కొత్తూరుపాయకెల్లు రెండున్న చంద్ర
పడియు పోలిరెడ్డి పారుపత్యం చేస్తూవుండి చంద్రపడియను వుత్తర
భాగమందున మాయశు 17 దివసమందు త్రిమతాల బాలవాండ్లను
పతివృత్తుల భూమి సర్వమాన్యంగా నిర్ణయించి వారికి అగ్రహా
రం కల్పించి దారాంగ్రహీతంగాయిచ్చినారు దర అమలుకుంపిణీ
వారి యేలుబడిలో క్రోధన సంవత్సరం పరియంతరం నడిచినది
అక్షయ సంవత్సరములో తారువారు మొకరరు అమ్మేనెలుప్పుడు
అదికొత్తగాపుట్టిన అగ్రహారం అని సరకారు-దాఖలాం చేసుకు
న్నారు మళ్లుకొమార అనంతరాజుగారి ప్రభుత్వంలో బసుబా
రామాపురానికి పశ్చిమం తుమ్మతేటికి పర్లటితల్లు కొంతభూ
మి శ్రోత్రియంగా నిర్ణయించి గొట్టెముకెల-లపేరయ్యవారు
అనే బాలవాండ్లకి యిచ్చినారు అకెల-డపల్లె గల్లు కొనివుండి రిబ
వాదరువారి కమామీసులో పాశెగాండ్ల వుపద్రవం చేత పల్లెపా
డు అయినది వృత్తులుమాత్రం ఆ బాలవాండ్లయిలాంకాలో వున్నవి
సాగుబడి కాలేదు గనుక వారికి అనుభవం కాలేదు భూమిసాగు

బడి షైనందున దివాణానుకు యిచ్చే శెలత్రియం అపరంజి 360
మూడు చక్రాలు యివ్వడంలేదు. తురకాణ్యం అవలు మీరు
1 జుంలా వారి ప్రభుత్వంలోని ఖసుబా రామాపురం గల మానవుండే
ముంది కోటలో గస్తీ తిరగడానికి అయి ఒక రోజున యీ కొండ
వారి పల్లె గొట్టిముక్కల వారికి వంతు చెట్లుగా వెంకటకృష్ణంభొట్లు
అనే ఆయన కోటలో గస్తీ తిరుగుతూ వుండెను. అంతటు చుట్టుప
ట్లు వుండే పాళెగాండ్లు తాలూకా దొంగలువారు దోచవలెనని వచ్చి కోట
ఒకట్లూ కాచివుండిరి. కోటలో గస్తీ తిరిగే వెంకటకృష్ణంభొట్లును
ద్దపై దీరుడు. గనుక వి(ప్ర)ప్ర వారి గొట్టిముక్కల ప్రవారి నిర్ధుష్ట
ప్రహారి. అనిలోనవుండికే కలువేయగా. కోటలో మంది వేమాపులేరని
తెలుసుకొని కోటపడగొట్టి వారు తగలపెట్టి నిర్మూలం చేసిపో
యిరి. తదారభ్యం కోటలో దేవాలయమున్ను కోటపెలపటి శివాల
యమున్ను పాడు అయిపోయెను. యీప్రకారం కొంతమట్లుకు గలమం
రూపుగా వుండగా మయూరాకడప నవాబు అమ్మల్లోయిందున్ను వా
రి ప్రభుత్వంలోన ఆసంవత్సరముందు కరువు బాతసున్నదాంగ
లఫు పద్రవం బాతసున్ను. ఖసుబా రామాపురం పాడు అయి కొద్దిగా
పాలుగు అయిదు యిండ్లు నిల్చివున్నవి. తదారభ్యం అమలుదర అ
మలు పాయకట్టు ఒబుళంలోనూడా నిధవటుంలోకి చెల్లుతూ
వుండెను. మయూరకడప నవాబు ప్రభుత్వముందు హాళింబ్రా
మయేలుబడి శాలివాహనశకం ౧౭౦౧ అగు వికారి సంవత్సరం వ

వరకు శిధిలములోనే చెల్లుతూ వుండెను. తరువాత శుభకృ
తు సంవత్సరము వరకు బందరు తరువాత సౌమ్య సంవత్స
22 రము వరకు టిప్పుసులతాను వేములబడిని అటుపిమ్మట మొగ
లాయీ వారి వేములబడిని శాలివాహన శకవరుషములు 1291
సిద్ధార్థి సంవత్సరము వరకు శిధిలములోకి చెల్లుతూ వుండెను
రౌద్రి సంవత్సరము ఆంగ్లాయులతి కంపెనీయింగిలీషు బందరువారి
వేములబడిని శాలివాహనశకం 1239 అనుప్రమోదూత సంవత్స
రకార్తీక బ 10లు పర్యంతము మున్ను శిధిలములోకి చెల్లుతూవు
న్నది.

సదరహు పల్లెలు మళ్ళీ రామాపురంలోకి మజరాలు
గా చెల్లుతూవున్నవి.

యీంగటిమానను మజరాలు సహాగా వున్నటువంటివి

1 కసుబా రామాపురానకు వాయువ్యభాగమందు పొద్దు
దిప్ప చిన్నపరెడ్డి రామాపురపుకాపు వేయించినది.

మామిళ్ళు - చింతలు. నేరేళ్ళు వుసిరికలు యిప్పచెట్లు
మజరూరును దక్షిణం కామతో విగరవం బాంట్లు వేసినది.

అత్తిచెట్లు - నేరేడుచెట్లు

మజరా చంద్రపల్లెలోను.

1 పల్లెను వాయువ్య జాపన్నం కలువాయ గంగిరెడ్డి వేయించిన
చింతలు మామిళ్ళవనం

౧ దీనికి పశ్చిమం కలు వాయు పోలిరెడ్డి వేసిన తోట వనం
మామిళ్ళ నేరేళ్ళ రావులు.
౧ దీనికి యీశాన్యం కలు వాయు యెల్లారెడ్డి వేసిన వనం.
చింతలు మామిళ్ళ నేరేళ్ళ
3 ౧ దీనికి తూర్పు కలు వాయు చినకొండారెడ్డి వేసిన వనం నేరేళ్ళ
మజరా బుచ్చనపల్లె లోను.
౧ వుత్తరభాగమందు కలు వాయు అప్పలరెడ్డి వేసిన వనం మామి
ళ్ళ చింతలు. నేరేళ్ళ
మజరా రాచయపేట లోను.
౧ పేటకు యీశాన్యభాగమందు ముకటరబావిరెడ్డి వే
యించిన తోపు చింతలు. నేరేళ్ళ మద్దులు.
మజరా తంగవారిపల్లెలోను
౧ పల్లెకు తూర్పు దూదేకుల చిన మోందే బాయి వేసిన వనం
చింతలు మామిళ్ళు. నేరేళ్ళు
మజరా చన్నవరము లోను.
౧ పల్లెకు తూర్పున ఆదూరి వీరభద్రారెడ్డి వేయించినది.
చింతలు. నేరేళ్ళు. ఉసిరికలు
కసుబాలోను మజరాలలోను సహా వున్న దేవాలయములు
౧ కసుబే రామాపురంలో పూర్వం కోటకు పశ్చిమమందు ఖిల్లమై
న దేవాలయం అడుగున పోతరాజులయ్యగారి శిలావిగ్రహము

లువున్నవి

౧ ఈ సామీప్యములగా నీయీశ్వరుని దేవాలయం శిథిలమై
పోయి వున్నది.

౧ మజరా రామచంద్రపేటలో ఈశ్వరుని దేవాలయం వున్నది.
పూజ కలదు. ఈ పల్లెను యీ దేవునికి మాన్యములు నడు
స్తున్నవి.

24 ౧ మజరా చంద్రపల్లెలో వీరుల దేవాలయం కలదు. మాన్యం
నడుస్తూ వున్నది. గనుక పూజ నడుస్తూ వున్నది.

రామాపురం గ్రామమునకు అష్టదిక్కులు వయినము.

౧ పూర్వభాగమందు కాలుపరుగు దూరమున మల్లెంకొండ
చాల్వనలోకబోడు అనే పర్వతము ఆవల్లి ఆమడ దూరము
న వుదయగిరి తాలూకా నాయుడిపల్లె అనే గ్రామం కలదు.

౧ ఆగ్నేయభాగమందు అరపరుగ దూరమున మల్లెము
కొండ చాల్వనలోకబోడు. ఆవల రెండు ఆమడల దూ
రమున నెల్లూరి సీమ వాలయీను చాపరాళ్లపల్లె అనే పల్లె
నైరదనం పాటి సోమయాజులవారి అగ్రహారము.

౧ దక్షిణభాగమందు అరపరుగ దూరమున మువ్వజెల్లె
వ్యాఘ్రాపల్లె పాయకట్లు ఒబళం తాలూకె శిధవటం.

౧ నైరుతిభాగమందు అరపరుగ దూరం మీద మువ్వ
బాల వ్యాఘ్రాపల్లెపైకి మజరా అడుసువారిపల్లె ఆవల వ

రములు కొండదానికి ఆవలసకెవిపాయకట్లు లాయి మ ౹౹ మము లు గూరు.

౧ పశ్చిమం కాలుపరుగ దూరములు మించమవ్వ జేరమూర్తి రం పైకేము జరా కొండుగారిపట్లె ఆవల సామింప్న్యములాగనే పరమటు కొండ.

౨ తూర్పు వన్నిభాగాన అరపరుగ మించపడమటి కొండను కా
5 డ్లకనమ సకివి పాయకట్లు గుబాలూను. . . . . శిధ
వటానకు పోవేష్నమార్గం
యీ మార్గమున దొంగలు కొట్లు లారు.

ఉత్తరం పరుగ దూరాన రాజుపేట బద్దెవాలు బాలూను దానికి ఉత్తరం మట్లెం కొండ చాలువిన పోరకాల కనమ అవతల బద్దెవారపల్లెమకు పోయేన్నమార్గం దొంగలభయం చాల కలదు

యీ శాన్యభాగమందు కాలుపరుగు దూరమయున మట్లెము కొండ చాల్పిన మాలకొండ అనే యెత్తుకొండ బాదుల్లవల మూడుపరుగుల దూరమున పిల్లిట్లకనమ (అర్ధా) వను అవతలికి పోగా దామెర్లవారి సమస్థానం సింగనపల్లె బాలూను కాడ వారస్త్రి

యీ గ్రామాన పైరులు అయేన్ధాన్యాదులు.

ఖుష్కి	బాగాయతి	తరి
౧ రాగులు	౧ రాగి	౧ వరి
౧ ఉలవలు	౧ సజ్జ	౧ రాగులు
౧ సావి	౧ కొర్ర	౧ సజ్జలు
౧ ఆరుకలు	౧ సావి	౧ కొర్రలు
	౧ నువ్వు	౧ జొన్నలు
		౧ సావి
		౧ నువ్వులు
		౧ జనుము
		౧ చెరుకు తోట
		౧ ఆకుతోట
		౧ పెసలు

సగిలి పాయు కట్టు గల మాగాణులకై ఖైఫీయతులు.
వాయు శిధవటం.

ఖైఫీయతు మల్లినేని పట్టుజాం వగైరా గల మడులు
సగిలి పాయు కట్టు వాలుంకే శిధవటం

శిధవటం క్షేత్రానికి పూర్వ భాగమందు ౩ కోసులు పినాకినీ నదికి దక్షిణ భాగమందు క [illegible] గిరి అనే పర్వతం పైన

మల్లికార్జునస్వామిక్షేత్రమునకు వాయువ్యం ౧౧ కోసు పినాకినీనదికి
వుత్తరం సకివిపాయకట్లులోని చెందులవాయి అనేగ్రామం కలదు
ఆగ్రామానకు పూర్వభాగమందు సదరిగ్రామం మజరా చెడుసు
పల్లెకుపడమరనది ఉత్తరమందు వొకకన్నడశిలాశాసనం యొకటి
అన్వయంప్రకారం పూర్వమందు ఆస్థళంలో శ్రీపృథ్వీశ్వరకథ
తకావేరితీరకవి కాలములరత్నప్రదీపకవారారట టాయాయా
మంవి కీర్తి నారాయణకాంచీపురవరాధీశ్వర పృథ్వీశ్వరమునాల
లగండరగండసేనాని యూఖపురతదాతవిద బర్వాండగండ డియలు
పురవరాధీశ్వరుడైనసెగళవాతి మకాళతిలకమహారాజులు
కాంచీపురంబున సుఖసంకథావినోదంబున రాజ్యము సేయగా శ్రీమ
న్మహామండలేశ్వర సమస్తసేనాధిపతి మహాప్రధాని కామరాజులు
కుమారుండు పిసాయతు ప్రశస్తి సమస్త ప్రశస్తసహితం అవిమూతి
పురవరాధీశ్వరం పత్నావలంబితవి ౯ భర్గ శరజాగతవజ్ర
పంజరపరనారి - - - - వననేకలక్ష్మి నన్నగంకకాలం శ్రీ
మన్మహాసామంత ప్రస్థల కాళ్ళశ్వరానాయుకుడైనకంటుమసాయ
కుండుతన - - సైలక్ష్మిబియసానెపేరమువాగ్రామములు - తై
నచెడుసూరిఅరుషాషభల్లచతుర్దశిబల్లజాతనన్నారు
ప్రీతు - - - జాలునంతక్షేత్రములు కావవికొండనెలపడుమలు
కిగనమెసుడ్డనుపుత్త్రరము - - టాసర్తినెరితి కింగత్తి యాలమా
నపుకాకి ముగ్గులు దక్షిణాన పెన్నమే తూర్పుసకలాం దిపెన్న

2 పూటుపపడు. ముటెకి నితూర్పుపొలిమేరగాను బియ్యాపురము
లాని పడుపేరను అగ్రహారము సర్వబాధా పరిహారము తన పరివార
ము. పగ్గటుబంటారి తెకల సహితము ఇచ్చితినని లేమ్మనాడు కాను
రాజు తిరుకాపెల్లి శేపని చేవ్రాలు. ఖర సంవత్సర పుష్యము. మకరసంక్రాంతి
సంక్రాంతినాడు. 1.11 1864 జామదగ్నిములు గోత్ర వాసన అయ్య
సంవంశమున అరుణాశఖల్లు బతుర్ముఖభట్లు . . . . . శక
వరుషంబులు 11 52 మంగళం మహాశ్రీ . . . .

తప్పాయాంబందువాయి గ్రామము హరగంటి ప్రతాపరుద్ర
రాజుగారి కాలమందు సిద్ధనాథ దేవునికి బందువాయి గ్రామములు 2
ధారవోసి ఇచ్చినారు. ఇందుకు రుజువు సదరి బందువాయిలోని
మజరా హాలపనూతన మలచెరువు గ్రామములో వుండే శాసనసా
రాంశము.

శకవరుషంబులు 1981 అగునేటి సిద్ధార్థి సంవత్సర
వైశాఖ శు 11 లు నాడు. స్వస్తి శ్రీ పర్వతదక్షిణద్వార సమస్త తీర్థపరి
వారితుం శ్రీ శ్రీ సిద్ధనాథ దేవునికి స్వస్తి శ్రీ మన్మహామండలేశ్వర కాక
తీయ ప్రతాపరుద్ర దేవమహారాజులు సుఖసంకథా వినోదంబున
ను పృథ్వీరాజ్యము చేయుచుండగాను స్వస్తి శ్రీ మన్మహాప్రధాని
కద్దికాలరాయ కుత్తైన జుట్టయ తెంకంగారు మత్తది భూమియు
అకినాటి భూమియందు రాజ్యము చేయుచుండి వారి తమ్ముడు
రుద్రయ యవెంకంగారు ములికినాటిలోని కడప నుండి సోమ(శ)

హాణకాలమున్నేదు తోర్థమూడి సకలిభూమిలూ చెందువారు చతు
రిమయుందు సుదాశాం శులత్రియము. అడిగారు పన్నులుకాని
కెలుసహా... శమయొసకళాయు సహితముగాను శ్రీసిద్ధనా
థదేవునికి మాంధ్యాన్న... సరముటు పగూరానేసు ఆచంద్రార్క
స్థాయిగాను. మహారాజుకుం.... గాను సర్వమాన్యముగాను
ధారాపూర్వకంచేసియిస్తిమి. అనివున్నది...

యీగామానికి మజరాలు ౩కి వివరం సూతనమ
..౧చెడుసుప న్లైగకొమూర... అంకు ౩

3 యీగామానుకు వుత్తరం ౧కోసుసదరిపాయకట్టు
హో జేతుడూరు తాల్యమ జనూరు గామముపూర్వమందు సి
ద్దేశ్వరుని ధారాగ్రహీతంగా బాలకరాజులుయిచ్చినారు. యిందు
3 దాఖలా సదరిగామములుపాడుగావుండే యీశ్వరగుడి వద్ద శాస
నం శిథిలమైవుండేది. హాళెగన్నడం సారాంశం నకలు.

స్వస్తిచరణాసరోరుహాంవిహిత హిత విలోచన త్రిలోచన
ప్రముఖ భూఖిల పృథ్వీశ్వర కరిత కావేరి తీర కవి కాలకులరత్న
ప్రదీప.. పరిమితపతారు... సతత సమబర్జితలక్ష్మీశ్వరయర
యూరిపురవరాధీశ్వర కాంచీపురతనేత్ర కాశ్యప గోత్ర అతిచతు
రకామినీజనజయంత తురగార జూచర్ వం... తరణావిరూప
విక్రమాదిత్య తెంగణాదిత్య జగదాబ్బగండ గర్వతారాతి దిక్పాల
కులకు దరకులశధర శరణాగతవజ్రపంజర దాయాదుమండళికపి

శాపట్టు టురి గరట్టుకీర్తినారాయణరాజ నిత్తి పరాయణ అయ్యనసిద్ధ
సామాసో త్సుంగ అహితను . . . . . . కుశసూర్యవంశోద్భ
వ బార్యసూర్య సంక్రందన పాటు కిప్రత్ర పాటు కినారాయణ శ్రీ అల్లా
డనాధమను మతనాధ సిండెరాయదరుత్తిమల త్రాంవనిరాయ
గండగోపల శ్రీ సిద్ధనాధవరదేవ శ్రీ పాదపద్మారాధక నామాది స
మస్తప్రశస్త సహితం శ్రీ మన్మహామండలేశ్వర భుజబల దేవవర
బిజ బూశమహారాజులు యుత్తమ శావసుర బాంవీరసూటుత్వాం
తిసలాంసిద్ధిరాజ . . . .

బ 1 4 గురువారము నాడు బిజ్జావరము ధారాపూర్వకము యిస్తిమి.
ఇచ్చి సర్వబాధా పరిహారము గాను సకలి దేశము సమర్పిస్తిమి.

4 యీప్రకారం శాసనములో యీంతుడూరు గలిమానుకు
పతిచేననామము బిజ్జావరము. తర్వాత జనులు తుడూరు అనివాడు
కోబడ్డారు. యీగలిమానికి ఉత్తరం 01. కోసు సగవి పాయకట్టు
విరూరు అనేగలిమము. పూర్వమందు శిద్ధిరాజు పాలరాజు. కాటు
మరాజు. వీరూ కోటుపాటికోటు సాధించే కొర్కై యీగలిమాన్కి ఆగ్నే
యం 2 కోసుల దూరమున కొండపై బతేరి కట్టించిచి కోటుపాటి కొండ
సాధించినప్పుడు వారియొక్క స్థావం మ. యీగలిమంపావిమేరలో
దిగివుండగాను ఆశిద్ధిరాజు యీ గలిమంలో కోటు కట్టించెను.
కొన్ని దినాలకు కోటు బీలమై పోయెను. తర్వాత కృష్ణరాయల ప్రభుత్వాం
త్వాంలో శాలివాహన శక వరుషంబులు 1848 అగనేటి సర్వజిత్తు

సుమారైశాబ శు ౧౨లు సర్వస్వతి మల్లరాజుగారి నాయంకరాంనకు యీ
గ్రామం చెల్లుతూ వుండగాను యీ రుద్రపైనాల్గుకులాలవారు. బోడిలింగ
య్యన్ అనేవానికి మాన్యముయిచ్చిరి.

యీప్రకారం గ్రామంలో శిలాశాసనం వున్నది

యీగ్రామానికి చెల్లే మజరాలు.

౧ గ్రామానికి వుత్తరం యల్లుగారిపల్లె ౧౨౦ యేండ్లు నాడు
యీగ్రామం యల్లారెడ్డి తనపేరుతో పల్లె కట్టించెను. గనుకఅందు
యల్లారెడ్డిపల్లె అనిన్నామమలు జనులు యల్లుగారిపల్లె అనివాడు
కొనేవారు.

౧ గ్రామానికి యీశాన్యం నూరుయేండ్లునాడు యల్లుపల్లె
రాఘవరెడ్డి అనేవాడు తనపేరుతో రాఘవరెడ్డిపల్లె పేట క
ట్టించెను.

౧ యీగ్రామానికి తూర్పున తూర్పుకొండవద్ద పాండవల
గుళ్లు విస్తారంగా వున్నది. ఒకవడ్డెవాడు చెప్పినది యేమంటే పూర్వం
యిందులో కొద్దిపాటి . . . . వుండేవారు. అని చెప్పెను
అవిన్ని తవ్వించిచూచిన . . . . . . అగుపడ
లేదు.

౧ యీగ్రామానికి తూర్పున వుండే తూర్పుకొండలో చిన్న
నామము కవిగిన కొన . . . . రము వుత్తరం అదిగాను సన్న మో
రయీ వుత్తర దక్షిణం . . కోన . . . . . . రాళ్లబో

డుయీ దక్షిణం పడు గుబ్బకొండల కేడి నుంచి పాలు గాపరవ్వతం
న్నది

యీగ్రామానికి యీశాన్యం 11 కోసు దూరమున జొన్న వరం అనే గ్రామానకు దక్షిణం మజరా పాటి మీద పల్లె అనే స్థలమందు పూర్వమందు గ్రామము వుండేది.

అక్కడ ఒక పాషె గన్నడ అక్షరాల శిలాశాసనం శిధిలమై బొత్తిగా అక్షరాలు అగపడేదితేదు. కొన్ని దినాలు కు ఆగ్రామం పాడు పడినపిమ్మట జనులు వాటికి పాడు దిన్నె అని వాడుకొనేవారు. తదుపరి ఆస్థానానకు యీశాన్యభాగమందు సామీప్యం చెర్వు లోగా గ్రామం కట్టించి అందుకు నామం జొన్నవరం అని ప్రసిద్ధిగా వుండేది. ఆస్థలమందు ఆంజనేయులు విఘ్నేశ్వరుడు యీశ్వర దేవాలయాలు వుండేది. తదుపరి కొన్ని దినములకు నెల్లూరు సీమ నుంచి పెమ్మసాని తిమ్మనాయని గారికి దొరతనము లో శ్రీరంగ తిరువెంగళాచార్యులు అనే బలిపాడు రాజు గారికి మారుమోగన్నమైన స్థలం యియ్యవలెనని యాచించేటపుడు వీరు పకవియేటికి తూర్పు భాగమందు జొన్నవరం అనే గ్రామం అపేక్షించగా వారు అయ్యవార్లకు యేడు గకి 30 వరహాలకు కౌలు(అ)యం చేసి యిచ్చిరి. గనుక ఆచార్యుల వారు అనుభవిస్తూవుండగాను శ్రీమన్మహారాజాధిరాజ రాజప
6 రమేశ్వర శ్రీ వీరప్రతాప సదాశివదేవ మహారాయలు విజయనగరమందు రక్షింపాలసాగా

ంపెప్పుడు వీపాముల జిల్లాయు

చేయుచుండగా నరసరాయుల అనేటి రామరాజు మొదలను
మాంఢ్రాజు నాగరాజయ్యదేవమహరాజుల వారి నాయంకరానకు
జొన్నవరం అనే గ్రామము చెల్లుతూ వుండగాను . . బాచన్నలు
వారికి శ్రోత్రియం యిస్తుమ ఘాసుక్రమంగానే జరిగి సూ వుండిరి. యీరాం
జులదినముల లోనైన వారి సివదానుమంతరాయల దేవాలయం . .
. . . ౧౭౬౪ అగునేటి . . . సంవత్సర ఆషాఢ శు ౧౨ లు
మంగలవారం ధ్లను పన్నెండ్లు నిశీలు తేరుండా పాలించినారు.
ఆస్థలము లో గ్రామము వుండగా యీదుర్గ యీరప్ప
యీరప్ప కొండ యిందుర్గ ప్రతినామము వూరు కొండ సామాంప్రము
వీసంకాలము లో కొండలో వుండే గడ్డిబోద కాల అడవిడినుంచి గ్రామ
మానికిన్ని అగ్నిప్రవేశమైదగ్ధమాయెను గనుక జనులు ఆస్థలం వది
లియిందుర్గపరమటుసామాంప్రమగా గ్రామం కట్టించిరి. అందుర్గ ద
క్షిణంగా చెరువు వేయించిరి. తరువాత రువెంగళాచార్యులకొమా
రులు రాఘవాచార్యులు వీరిద్దరికి లక్ష్మీపతులు అనే పేరు వారి గ్రామం
అనుభవిస్తూ వుండగా చిటివేలు మళ్ళు అనంతరాజు తిరువెంగ
ళరాజుగారు నిభవటుంతాలూ కు ప్రభుత్వం చేస్తూ వుండగాను వీరి
శ్రోత్రియం యధాప్రకారంగా నడిపించినారు. తరువాత ఆరకాటినవాబు
సాదుల్లాఖాను వారి ప్రభుత్వం రాజాకేసరసింగు యిలవడికొమారుడు
డు. పత్తెసింగు శిధవటుం అధికారం చేస్తూ వుండగా రాఘవాచార్యులు
కొమారులు తిరువెంగళాచార్యులు వారికి యధాప్రకారంగా నడి

7 పించినారు. గ్రామం చెరువుకు వుత్తరంగా వుండగా పాతగ్రామం డ్డ వుపద్ర
వం చేతను ఆస్థళాను దక్షిణం చెరువు కింద గ్రామం కట్టించిరి. గనుక
పూర్వగ్రామం పాడు అయి. . . . . . . తిరిగి బస్తీ . . . తమ్మ
. . . . . నవాబు మయూరాం అబుదుల్లనబి . . . .
త్వంలో తిరువెంగళాచార్యులు . . కొమారులు . రాఘవాచార్యులు
. . . . నాలు నడిపించి తమ్మ మాను గ్రామశోత్రి
యం. . . . . చేసి ౨౦ కుంటలు చేను మడి ౧౦ కుంటలు
సర్వమాన్యం భూమి యిచ్చి గ్రామం సరకారు దాఖలు చేసినారు. యిత
ని కొమారుడు శఠగోపాచార్యులు వీరి కొమారుడు వేంకటరమణా
చార్యులకు . . . . కుంపిణీ వారి ప్రభుత్వం శాలి
వాహన శకం ౧౭౩౨ ప్రమోదూత సం. . . . . . . భూమి
సాలుస్తీ సర్వమాన్యం నడుస్తూవున్నది.

యీ గ్రామానకు మజరాలు అయిన వివరం

౧ కేసరసింగు పుత్తెసింగు ప్రభుత్వంలో జాఫరసాహేబు అనే తురకవా
డు యిచ్చి యీ గ్రామం పొలంలో యిష్టై చక్రాలకు భూమి . . .
కొని గ్రామానకు పడమర సాయిమాన్యంగా తన పేరిటు జాఫరసాహేబు
పల్లె అనే పేరుపెట్టి కట్టించెను. అందు ప్రతి సం|| ౫౦ చక్రాలు సర
కారుకు యిష్టైమేండ్లవరకు నడుస్తూవచ్చి తరువాత సరకారు వారు జ
మాబంది ప్రకారంగా పైకం పుచ్చుకొంటూ వచ్చినారు.
౧ పరమటిశీమనుంచి నలకొండారెడ్డి అనే కాపు కడపనవాబు అబు

దుల్లన జిభానదినములలో గ్రామానికి వాయువ్యం సామీప్యం యేడు

. . . చక్రాలు యిచ్చేటట్టు మొకరరు చేసి స్థలం యిచ్చిరి. గనుక నల కొండారెడ్డి తన పేరులో నలకొండ వారి పల్లె అని కట్టించెను. వీరికి నలు పై సంఖ్యములు జారీగా నడుస్తూ వచ్చెను. తర్వాత జప్తి అయినది.

౧ గ్రామానికి వుత్తరం శంగన వారి బళ్ళ రెడ్డి అనే రయితు వరియంటు

8 గ్రామం నుంచి వచ్చి అక్కడ తనను రెడ్డి కరణాలు . నడవ . . లేదని చెప్పి . . యిరువై చక్రాలు కట్టు గుత్తగా . యేడు . . . . . . పేరులో . . . గన వారి బయ్య పల్లె అని కట్టించెను. మున్పై సంఖ్య నడిచి . . . . వారు దాఖలా అయినది.

గ్రామానుకు ఆగ్నేయ భాగం పూర్వమందు పోడు . . . .

. . . . . సనం వుండే స్థలంలో బుద్దవారు శిమనుంచి గొల్లవాడు అ రుపై సంవత్సరాలమును వు కొండ సమీపంగా మాను పశులు గొట్టెలకు వసతి గా వున్నది. యిక్కడ దమంను వూరు కట్టు కోరదాము బాగా యిప్పించమని అడగగా అదే బాగా యిచ్చినారు. గనుక వారు పల్లె కట్టి వాటిపాటి మీది పల్లె పేరు పెట్టినారు. యిప్పుడు అది కసుబా యు దాఖలు అయి వున్నది.

8 కసుబాలో కూడా అయిదు ఇక్క పాటిమీది పల్లె కసుబాలో దాఖలై వున్నది.

. యీ జొన్నవరం వివూరు రెండు గ్రామానకు తూర్పున వుండే కొండ పేరు తూర్పు కొండ అనిన్ని పొయ కొండ అనిన్ని వాడుతా

రు. వాటిలో వుండే చిన్నకోనల వివరము వృత్త్రం ఆదిగాను పృవిగొనము
లను . . . . . పాపిమేరవాద్దు యీ దక్షిణం పందికృకోన యీ దక్షిణం
గుండ్ల కోన యీ దక్షిణం యుకాసికోన యీ దక్షిణం శుద్ధ బాటుకోన యీ ద
క్షిణం ధనకొండ కోన యీ దక్షిణం యదుళ. యీ దక్షిణం గుంటుకోన
9 యీ దక్షిణం నీళ్లకోన యీ దక్షిణం ఆరుగళ్లరాళ్ల కోన యీ దక్షిణం బింద
కోట యీ దక్షిణం కోన దక్షిణం తుంటి కోన యీ కలడి నుంచి దక్షిణం పన్న
మీరం . . . . . చి కోన యీ దక్షిణం కొకరాళ్లకొండ బోడు యీ ద
క్షిణం గుండ్ల గుబ్బ కోన యీ కలడ . . . . లు గారు గంపల్లి మల్లినేని పట్నము
తూర్పున పోతూ వున్నది.

యీ పర్వతములో వుండే విశేష వృక్షజాతులు.

౧ చిరవి ౧ చందనం ౧ రేపవి ౧ యినుమద్ది ౧ కరకవి ౧ చార.
. . . . . ౧ ~~~~ ళ్లబలుసు ౧ యలమవి ౧ చికిరేణి ౧ ముష్టి
౧ తుమ్మ ౧ వుతెంద ౧ వూటవి ౧ నిరుద్ది ౧ తడవి ౧ తూకి
౧ వుబూరి ౧ పాల . . ౧ పాలవి ౧ సోమిందా ౧ బిందగ

మృగజాతుల వివరము

౧ చిరతలు ౧ యలుగొడ్లు ౧ గండంగులు ౧ కొండగొర్రెలు
౧ ~~~~ దుప్పులు ౧ నకలు ౧ గుంటనకలు ౧ మండిల్లు
౧ కోతులు ౧ జింకలు
౧ యుత్రులు ౧ పందులు ~~~~
౧ కొర్నగండ్లు

పక్షిజాతులు . వాయసం గ్రద్ద. గరుడ. శుక పిక శారిక నెమలి బ
క . . . .

ఈ ప్రకారం వ్రాయించినవాడు జొన్నవరం కరణం చెంచు
అనే బాలవ్యాడు.

ఈ గ్రామానికి పడమర సకలివేరు దక్షిణవాహినిగా ప్రవ
హిస్తూవున్నది.

ఈ గ్రామానికి ఆగ్నేయం ౧కోసు దూరమున మల్లినేనిపల్లె
కైఫియతు . . . దులో దిగువ వ్రాసి వున్నది.

* కైఫియ్యతు మల్లినేనిపట్టణం *

సకలివేరు అనేది ఊరికి ఆమడ వుత్తరంకింగా నున్న
పడమరెండు ఆమడ . మీదను నల్లమల అరణ్యమై వుండే కందనవోలు
తాలూకు మహానందికొండను. తూర్పుభాగమందు గుండ్లబ్రహ్మేశ్వరం అ
నే కోనయందు రెండు వంకలు పుట్టి వుత్తరభాగం వంక గుండ్లకమ్మ నామ
ము కలిగి కంభం చెరువులో కలుస్తున్నది. దక్షిణభాగం వంక సకలినది
అనే పేరు గలిగి యిప్పుడు వుండే సకలి పాయకట్టు మోజే మల్లినేని పట్టా
నకు దక్షిణభాగంగా ప్రవాహిని అయి తూర్పు నను . కోసున పినాకి
నిలో సంగమం అయినది. యీ సంగమానకు తూర్పు భాగమందు
సామాన్యంగా తూర్పు కొండలు అనిన్ని నామము కలిగిన కొండ మిగుదిడ్డ

మోరటంకోట అనేటి యాదవవంశోద్భవులయిన పల్నాటి దేశాధిపతులైన
కాటమరాజు ౧ పోలరాజు ౧ సిద్ధిరాజు ౧ వీరు ముగ్గురిలో సిద్ధిరాజు
బూరిశ్రవంశోద్భవుడు. కడమ కాటమరాజు పోలురాజు వీరు యిద్దరు
అన్నదమ్ములు యాదవవంశోద్భవులు వీరు సిద్ధిరాజువద్ద సరదార్లు
ఇతని ప్రధాని పెమనహెగ్గడు. యితని తమ్ముడు పోతనహెగ్గడు. యి
తని కొమారుడు కామనహెగ్గడు. యితని భార్య దారమాంబా యీప్ర
ధానుల సహాతంగా రాజ్యం ఆపటాన్ని నున్ను పరమటు ఒకపరువు దూరమున కోట
పాడు అనే కోటలో పాత్ర పినాటి దేశాధిపతి అయిన మల్లెదేవుడు. నలు
దేవుడు. వీరితల్లున సిద్ధిరాజు అన్నెవారిలో యుద్ధం చేసి కొల్లకై శకవ
రుషంబులు ౧౦౮౧ ప్రమాదిసంవత్సరమందు పైన వ్రాసిన పర్యంతం పైనకొ
త్త బాలు కట్టించి యుద్ధం చేసి కోట సాధించిన ఆసమయమందు
యీ రాజులవద్ద వున్న ముఖ్యసరదారుడైన యల్లమరాజు అనేవారికి
యీ మోర చేలు వేసిన కొండకు వుత్తరం సదరి తూర్పు పరవాటాను
పొందినట్టుగా పాళెం కట్టించి వదయం చెట్టించి ఆపాళెమున యల్ల
మరాజు అనే సార్థకనామము వుంచి తనపేరు గ్రామ వనాంతరాలున్ను
12 వేయించి గ్రామానున్ను అష్టదిగులయందు పొలిమేర యేర్పరచిన వివ
రము. తూర్పున . . . పొన్నపల్లి పొలిమేర దక్షిణం పినాకినినది పశ్చి
మట చెందువాయి వుప టూరు పొలిమేర వుత్తరం తూరుదూరు
విరూరు పొలిమేరలు చతుర్దిగుల లోనైన భూమి యిప్పుడు మ్మడిగాను
న్ను అనుభవించుకొని వంశ పారంపర్యంగా వుండెను. తర్వాయి తని కొ

మారుడు చిన్నయల్లమరాజు సకలి యేటికి పరమటిగడ్డను భూవులు
తాంవిర్చిపెన్నదిసక తేటి ములగడ్డన తన పేరుతో పల్లెకట్టించి
కొన్ని దినములు వుండెను. తర్వ కొన్ని దినాలుకు రాచవేటి శీమలో
గరిగిందమంటు అనేగ్రామములో పాలయాంకరులు అనేకులం వారు
అమృతగిరినాయుడు పాళెం చేసుకొని వుండగాను. అతని కొమాళ్లు

౧ కొమారమల్లినేయుడు.

౧ చిట్టిమినాయుడు

౧ కొమారనాయుడు

3

వీరు ముగ్గురు అకటకనుంచి యీస్తలానుకు వచ్చి చిన్న
యల్లమరాజుగారి వంశీకులతో యుద్ధంచేసి పాళెము తమస్వాధీనం
చేసుకొని యీపాళెనుకు నాయువన్నాసకలి యేటికి వుత్తరభాగ
మందు మల్లినేయుడు తన పేరుతో గ్రామం మల్లినేనిపట్టణం అని క
ట్టించియుందుకు వుత్తరం తూర్పు కొండ యెర్ర (మట్టె) కొండ సందు కోనలో పె
ట్టెకట్టి కొన్ని దినములు పాళెం చేసుకవుండగాను తని తమ్ముడు
చిట్టిమినాయుడు యీమల్లినేని పట్నానుకు దక్షిణం నైరుతి ౧॥ కోసు
దూరమున తన పేరుతో చిట్టియపల్లె అనే గ్రామం కట్టించెను. యి
తడి తమ్ముడు కొమారనాయుడు మల్లినేనిపట్నానుకు దక్షిణం ౧॥
కోసు దూరమున తన పేరుతో కొమారనాయునిపల్లె కట్టించెను
యీమల్లినేనిపట్నం ప్రబలం కాగానే పూర్వం వున్న యల్లమరాజు
పాళెం శిలమవుతూ వచ్చెను ఆదినాలలో సకలి యేరు కొద్దిపాటి కా

ఉపవనములు వుండగా మల్లినేని పట్నం మధ్యే ప్రవహిస్తూ వుండెను సకిలి
యేటికి దక్షిణం మంగలవాండ్లు వుండేపాలెం. కనివాండ్లు బట్లురాం
జులు వుండె పాళెం. వూరికి పశ్చిమభాగమందు సంతపేట అక్కడ ఒ
కబసవన్నరాయి. యిందుకు వాయువ్యభాగమందు సామీప్యంగా గొ
ల్లవాండ్లపల్లె. యిందుకు దక్షిణం మల్లినాయుడు వేయించిన చింత
వనం. యీతనికి మార్త్యరంగమ్మ అనే ఆమెను తాంబూలంనకు ఒక
వుల్లిడు భూమి యిచ్చిరిగనుక ఆమె తన పేరుతో రంగమ్మపల్లె అని
గొల్లపల్లెను వుత్తరంగా సామీప్యంకట్టించెను యల్లమరాజు పాళె
మునకు తూర్పు యల్లమరాజు కాలువలతో సకిలినది పినాకినీ నదితో
సంగమం అయిన కూడలి సంగం వద్ద సంగమేశ్వరుని లింగం వుండగా
దేవాలయము కట్టించెను. అప్పు మల్లినాయుని దినాలలో వాటికి జీర్ణో
ద్ధారం చేయించెను. యీ మల్లినాయుని దొరతనం విజయనగరము
మ్మడి నృశింహరాయల మన్వంతరములోను యీ మల్లినాయనిత
మ్ముడు. చిట్టమనాయుడు. గొల్లపల్లెలో ఒక గొల్లదాన్ని వుంచుకొని
వుండగా యితని తమ్ముడు కామారనాయుడు దానితో సంబంధం
సాయగా వుభయులను కలహం సంభవించి యుద్ధమై మల్లినాయు
డు యితని యిద్దరు తమ్ములు మల్లినాయని బావమరిది రంగ
ప్పనాయుడు వీరు వీరి జనులతో కూడా హతంకాగానే వీరి భార్యలు
అగ్నిప్రవేశం చేసిరి. యీ యుద్ధం మల్లినేయని శకం (కాలం) లో సంభ
వించినందున అక్కడ వీరి పేరుతో శిలపైన ప్రతిమెలు చెక్కి వా

టకి వరలు అని వాడుకుంటున్నారు. తరువాత విజయనగరం కృష్ణరాయల
వారి ప్రభుత్వంలో సమటి నలకంపరాజు అనే అతడు శిధవటము
తాలూకాలో కొన్ని గ్రామముల ప్రభుత్వం చేస్తూ వుండి యీ సమా
4 చారము విని యిక్కడికి వచ్చి యీ మల్లినేని పట్నం తన స్వాధీనం చే
సుకొని మల్లినేని కామారుడు యెఱ్ఱబొమ్మనాయుడు యీ స్థలం విడి
చినేరు. ఆతి భాగమందు 2 కోసులు పాలుకొండకు తూర్పు భాగమందు
చింతరాజు అనే రాజు వుండగా అక్కడికి పోయి వారి వద్ద దళవాయిగా
వుండెను. అతని సంతతివారు చింతరాజు పాళెం చేస్తూ వుండిరి. యీ
మల్లినేని పట్నంలో పడమటి వారి కైఫియ్యతు చింతరాజు పాళెం
కైఫియ్యతులో వున్నది. నలకంపరాజు ప్రభుత్వంలో గ్రామ
నకు మధ్య చెన్నకేశవుల దేవాలయం యీశాన్య భాగ
మందు యీశ్వర దేవాలయం యిది గాక వెలిగేశం ప్రభగిరి ప
ట్నం అనేది నెల్లూరి సీమనుంచి పట్నం, యల్లమ్మ, అంకాళమ్మ
మాతమ్మ యీ మూడు దేవతలు దున్నతు అనే యింటి పేరు
రెడ్లకు అమ్మవారు ఆజ్ఞాపించినది స్వప్నములంగా మీరు మ
మ్ముల నం రాతిబండిపైన సాగించుకొని మారు భారాలు యెక్కడ నిలు
స్తున్నదో అక్కడ ప్రతిష్ఠ చేయుమనగా తదనుసారంగానే రెడ్లు అమ్మ
వార్ల బండ్లపైన సాగించుకొని మల్లినేని పట్నానకు తూర్పువ సమీ
పంగా ఒక బండి ప్రమాణమయివుండినది. విరిగినందున ఆ అమ్మవార్ని
అక్కడ ప్రతిష్ఠ చేసి అక్కడినుంచి యీవల సాగింగానే మల్లినేని ప

ట్నం గ్రామము ధ్వానమందు యెల్లమ్మ బండి విరగగా అక్కడప్రతిష్ఠచే సి అక్కడి .. తొగాం గ్రామమునకు పశ్చిమభాగమందు సాయంపల్లిగా అంకాళమ్మ బండి విరగగా అక్కడప్రతిష్ఠచేసి రెడ్లయీగ్రామములో నివాసంచేయగా రాజుగారు వీర్లప్రస్థానంచేసి గ్రామానికి రెడ్డికం నిర్ణయించేసి సదరి అమ్మవార్ల దేవాలయమున్ను కట్టించెను తన్ను యీరెడ్లు గ్రామానికి తూర్పుభాగమందు ఒకసన్నపాటిచెరువుంటు కట్టించి పాటికిందవర్రిమడి యేర్పరచినందుకు రెడ్లకు బావితుర్థాగం దశబంధం నడిపించిరి. యిదిగాక పూర్వమందు మల్లినేనిప్రభువాల్ల నుకు పూర్వం గ్రామానికి పశ్చిమభాగమందు కన్నయల కాలనువుండగా రెడ్లుయీకాలను గొప్పచేసిరి. నాగకన్నకలు నిల్పిరిగనుక నాగులకుంట అని ప్రసిద్ధమాయెను. యీసమటికెంపమరాజుగారి తండ్రి గురువరా జు సముద్రస్నానానకు వెళ్లేటప్పటికి తూర్పునపోయివుండగా కొండవీటి సీమలో బెజ్జవాడ ~~పోచిరాజు కామరాయుడు~~ కొండ్రాజు 1 యెనమ దల్లాపత్రిపాడు 1 గొర్లపూడి 1 యీగ్రామాలు కరిణీకం చేస్తూ వున్న బెజవాడ పోచిరాజు కామరాయుడు కొండ్రాజు సముద్రస్నానం చేసేకొరకై వచ్చివుండగా సముద్రతీరమందు సదరివెలసిన గురువరాజు గారి దర్శనం చేసుక ఆశ్రయించినందున రాజుగారు కొండ్రాజు అనే కర ణాన్ని శిధవటం తాలూకా మాచపల్లికి పిలుచుకవచ్చి వారివద్దరా యసం నిర్ణయించి అతని కామరాయుడు నలకంపమరాజుగారి మల్లినేని పట్నానకు వచ్చేటప్పుడు వెంటపెట్టుకవచ్చి యీగ్రామకరిణీకమున్ను

వారివద్దరాయసం రెండుపనులున్నుపాలించియిచ్చిరి. మల్లినేనిపట్నం
కరిణీకం యిదిగాకయీగ్రామమునకు దక్షిణం 1 కోసుపూర్వమందు
వారదులవల్ల ప్రతిష్ఠితంబైన పూర్వగిరిమల్లిఖార్జునస్వామిక్షేత్రమందు
వుండేసదరిపురములూరి గ్రామకరిణీకం యిదిగాకయిందుకు ఆగ్నేయం
2 కోసులు కోటపాడు అనే గ్రామకరిణీకమున్ను యిందుకు ఆగ్నేయం
1½ కోసు నరసింహులపల్లి 1 మాధవరం యీరెండు గ్రామములకరి
ణీకమున్ను మల్లినేనిపట్నానకు దక్షిణం ½ కోసు చెందువాయి గ్రా
మకరిణీకమున్ను వీరి అధీనం చేసిరి. వీరివద్ద శ్రీపతిరాజు అనే బాల
వాడు గుమాస్తాగిరిలో వుండెను. యీకొండ్రాజు అనే కర్ణానికి తి
మ్మరాజు అనే కొమారుడున్ను యిద్దరు తెల్లగా వుండే ఆడబిడ్డవాళ్లు
న్ను కలగగా వాండ్లను వివాహం అభ్యంతరం అయినందున శ్రీపా
16 తివారి చిన్నవానికి ఒక చిన్నదాన్ని యిచ్చి కోటపాటి కరిణీకం ధారాగ్ర
హీతం చేసి రెండవ చిన్నదాన్ని సూర్యనకవి వారి చిన్నవానికి యిచ్చి నర
సింహులపల్లి మాధవరం. యీరెండు గ్రామముల కరిణీకం ధారాగ్రహీ
తం చేసి మిగిలిన గ్రామములలో తనవద్ద గుమాస్తాగా వున్న శ్రీపతిరాజు
కు చెందువాయి మల్లిఖార్జునేనిపట్నం రంగంపల్లిలో సగాంశము పంచి
యిచ్చి అన్యోన్యంగా అనుభవిస్తూవుండిరి. తర్వాత కొన్నిదినములు జ
రిగినతర్వాత మల్లె అనంతరాజుగారి ప్రభుత్వం తప్పయితనికొమారు
డు. తిరువెంగళరాజు ప్రభుత్వం చేసినతర్వాత పిమ్మట సాదుల్లాఖాను
తట్లనుంచి రాజా కేసరసింగు త్తెసింగు ప్రభుత్వం తర్వాత కడప

నవాబు అబుదుల్ నబీఖాను వారు మృతియైన్ అబుదుల్ మజీదఖా
ను దినములలో ప్రమోదూత సంll మున తుంగభద్రానది వచ్చి కందన
వోలు కొట్టుకపోయినప్పుడు. యీ కర్రడ పినాకిని వెల్లువవచ్చి సకలి
నదీ పినాకిని మధ్యగడ్డన మళ్లినేనిపట్నం పాలెంలో వున్న సదరివాళ్లె
సిన మండలపాశ్రం.1 కనిష్ట పాశ్రం యుష్మర పాశ్రం కొట్టుకపోయె
ను. తరువాయీ గ్రామంలో వున్న కాపు లంకిరెడ్డి అనేవాడు సదరి 11ట మంపా
లంలో పడమర 1|| కోసు తూరుదరూరి పొలిమేర తూర్పున తనపేరు
లోపల్లె కట్టించెను.

ఈ యబుదుల్లమజీదఖాన దినములలో పూర్వముందు
చిన్నయల్లమరాజు పల్లెకు పడమర 1 కోసు వుప్పుటూరి పొలిమేరకు తూ
ర్పు చెందువాయి పొలిమేరకు వుత్తరం చెరువు కట్టించి అక్కడినుంచి
1 కోసు దక్షిణం చెరికట్టు అనే పర్వతాగ్నుకు తూర్పు పినాకినీ నదీయలో
కాలువ తవ్వించి సదరి చెరువుకు రావడానుకు ఆ తవ్వించి వుండగా అ
17 దిఖిలమైవుండెను. గనుక ఖాన మజకూరు వారి తల్లి నుంచి హావల
దారుడు యీ గ్రామముల వ్వవహారం చేస్తూవుండి యీ ఖిలపడిన కా
లువ చెరువు తవ్వించి రెండు సంll రాలు నదినుంచి కాలువలోకి నీరు
పారి వరిమడి ఫలం చేసెను. తరువాత అతని వ్వవహారం పోయినందున --కా
లువ మరమ్మతు చేయించవేదు. గనుక ఖిలమైనది. పిమ్మట సులతా
ను ప్రభుత్వం తరువాత మొగలాయి ~~తరువాత~~ తరువాత దుండి రోసరకారు 123
ప్రమోదూత సంll వరకు నడుస్తూవున్నది.

ఈ గ్రామములో యెల్లమ్మ దేవాలయం మాత్రం దురస్తుగా వున్నది. కడమ దేవాలయాలు యీ వత్తు శిథిలమై వున్నది. గ్రామానికి పశ్చిమం మల్లినేని చింతవనములో మల్లినేయుడు వీరుల తమ్ములు యుద్ధం చేసి విరుగిపోవుండేది. వుత్తరం దక్షిణంగా వుండే శిలలపైన ప్రతిమల వివరము.

